


గణపతిరావు నిద్రలేచాడు అంటే లిప్పుడూ లేవడా... పడుకునే వుంటాడా.. ఏదైనా జబ్బు అతన్ని పీడించి పిప్పిచేస్తోందా? లాంటి సందేహాలు తమ తమ తలలెత్తున్నాయి. కానీ అవేమీ కావు. రోజూ కంటే పెందలాడే లేవడం, పిల్లి ముఖం చూడడం గుండెదడ పట్టుకోవడానికి కారణం. ఇదివరకిలాగే చిన్నోసార్లు పిల్లి ముఖం చూసి ఆ రోజు రోజంతా నానా అవస్థా పడ్డాడు 'ఏదో ఒక వెధవపని జరగకుండా వుండదూ రోజున' అనేది అతని నమ్మకం

పిల్లి 'మ్యావ్' అని గణపతిరావుని వింతో ముద్దుగ పిలిచింది. అంత ఆప్యాయంగా తనని పిలిచిందెవరబ్బా అని సంతోషంతో రగ్గు తొలగించి చూస్తే పిల్లి ప్రత్యక్షం. ఇక యిప్పుడుంటుంది దీని మహాత్యం... 'ఎంత విషమ పరిస్థితి కల్పించావ్ భగవాన్' అనుకున్నాడు.

వంట గదిలోంచి రాజ్యం విసుగు బులెట్‌లా దూసుకొచ్చి గణపతి చెవికి తాకింది అదే— "కాఫీ ఎన్నిసార్లు వెచ్చబెట్టాలో..." అనడం.

ఇంకా అలాగే కాసేపు పడుకునే వుంటే యింట్లో కురుక్షేత్ర సంగ్రామం సంభవించ వచ్చునని పిల్లిద్వారా తెలుసుకున్నాడైన గణపతిరావు చటుక్కునలేచి, అంత టూత్ పేస్ట్ ముద్ద అలా సున్నుండలా నోట్లో వేసుకుని బ్రష్నని కాసేపు నోట్లోనే 'క్యాబరే' చేయించాడు

ట్రాజెడీ కింగ్ పోజులో కాఫీ త్రాగుతున్న గణపతిరావుతో రాజ్యం—

"ఏమండీ మన పెద్ద వెధవ పక్కలో ఇంకా మూత్రం చేస్తున్నాడండీ"

గణపతిరావు నుదుటి మీద ముడతలేర్పడ్డాయి.

"చిన్నాడికి పచ్చ విరోచనాలేమోనని అనుమానంగా వుందండి నిన్నవెళ్ళి మందు తెమ్మంటే తేలేదు కదా" సాధింపు గణపతిరావుని బాధిస్తోంది.

"వెధవది కాఫీ త్రాగేటప్పుడే చెప్పాలా. అసలు నీకు బుద్ధుంటేగా నేను అక్కడ క్యూలో నిలబడి మందులే తేవాలా...యిటు ఆఫీసుకి టైముకే తగలడనా... ఏం చేయమంటావే... నువ్వు ఆ మాత్రం తీసుకురాలేవు. వీలాగో వంటయ్యాక చేసేదేముంది. ఈ ప్రక్కావిడతోటి, ఆ ప్రక్కా

# వారఫలం

**6 4 1979 శుక్రవారం మొదలు**
**12 4 1979 గురువారం వరకు**

**మేషం:–** స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషిరాణించగలదు. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

**వృషభం:** వ్యాపార విస్తరణ ప్రయత్నాలుబాగుంటాయి. పజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థికవ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదాపడతాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు – దైవ కార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మిథునం:** ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

**కర్కటకం.** వృత్తిలో ఆదాయంపెరుగుతుంది. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు– కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసవస్తువులు కొంటారు.

**సింహం:–** మీ తొందరపాటు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. శ్రమ కలుగుతుంది వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు – ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**కన్య:** మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

**తుల:** అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తొందరపాటు వస్తువులు పోవచ్చును. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు – ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి

**ధనుస్సు:** ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురికాగలరు. వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు – అనవసరమైనవ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**మకరం:–** మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖర్లో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు ప్రయాస కలుగుతుంది.

**కుంభం:** మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. రావలసిన డబ్బు అందుతుంది వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**మీనం.—** నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

—మహేష్

# మార్జాల మహిమ

కింతోటీ కబుర్లు చెప్పడమే. ఈ వేళ వాటికి కాగా పెట్టి మందు తెముకో"

రాజ్యం ముఖం మాడిపోయింది ముందు రోజున చేసిన వేగోలీ–లా.

"అవును పేపరు చదువుకోలేదనేగా..." అగటూ ఆగిపోయిన సాధింపుకు కంటి మ్యాటీ యిచ్చింది.

అసలివన్నీ మామూలే కానీ ఈ రోజు యింత పెందలాడే స్టార్ట్ కావడానికి కారణం గణపతిరావు పిల్లిముఖం చూడడం.

వినాయకుడు అంటే గణపతి, వాహనం ఎలుక ఆయనకెంతో ప్రియమైనది కూడా. ఎలుకకి శత్రువు పిల్లికదా అందుకేనేమో గణపతిరావుకి అది శత్రువై కూర్చుంది

గణపతిరావు స్నానం ముగించి, భోజనానికి కూర్చున్నాడు. ఆఫీసుకని వెళ్ళబోతుండ

"ఏమండోయ్ బుల్లాలి మీద అరిగియింటికి ఎప్పుడో తిరిగి తిరిగి వస్తారేమో. ఈ రోజే మా తమ్ముడు జగదీష్ వచ్చేది. బొంబాయి నుంచి వస్తున్నట్టు ఉత్తరం వ్రాశాడుగా మరచి యారా యిదివరకెప్పుడో వచ్చాడు యింటి గుర్తుందో లేదో మీరు స్టేషనుకెళ్ళి తీసుకు రావాలి" తమ్ముడు విషయం కనుక సూదిలో దారం ఎక్కించినట్లు చెప్పింది రాజ్యం.

అనుకున్నట్టే అయింది ఫలితంగా ఆఫీసరు చడామడా తిట్టాడు కొట్టలేదుగా. తనూ తిట్టగలడు ఆఫీసరు కంటే ఎక్కువగా. కానీ తను ఆఫీసరు కాదుగా ఆ ఎలిజిబిలిటీ వాళ్ళకే వుంది మరి. అందుకే తిడుతున్నప్పుడు అన్నీ వినేయడం, వంచిన తల ఎత్తకుండానే నవ్వేయడం అలవాటు కానీ ఈ రోజు, "ఏమిటలా నవ్వుతావు. పిచ్చోడిలా. పేకిట్ సీరియస్" అని గట్టిగా అరిచాడు.

ఎప్పుడూ అనకుండా ఈ రోజు అలా అన్నాడేమిటబ్బా అంటూ పెన్ని నోటికి ఆనుకుని ఆలోచించేసరికి పిల్లి మెదడులో మెదిలింది.

ఆఫీసరు గదికి వీడ్కోలిచ్చేసి తన సీటు వైపుకి రాబోతుండగా ఎదురు సీటు టైపిస్ట్ మాలతి కిలకిలమంది.

ఎందుకో తెలియకపోయినా తనూ నవ్వాడు ఆమెతోపాటు. ఆమె నవ్వు ఎక్కువయ్యేసరికి, నవ్వుకి కారణమడిగి పిచ్చితో... లీకైన పెన్ను పెదాలపై చేసిన నీలిరంగు ముద్రల్ని కర్చీఫ్‌తో మాయంచేయబోయి

విఫలుడై టాయ్‌లెట్ రూమ్ వైపుకి నడిచాడు.

రాజ్యం మాట ప్రకారం పర్మిషన్ తీసుకుని బయలుదేరి వచ్చేశాడు.

చీకటి పడింది... ఏనిమిదైంది. తొమ్మిదింటికే జగదీష్ వచ్చేది. అందుకే ఏడింటి కల్లా గణపతిరావు కడుపులో నాలుగు మెతుకులు వేసుకోవడం, బయలుదేరేముందు 'మేమూ వస్తాం' అంటూ చుట్టుముట్టిన పిల్లల సైన్యాన్ని విదిలించి, విజయుడై బయటపడేసరికి కొద్దిగా ఆలస్యం అయింది.

జేబులో ముప్ఫై రూపాయలుంచుకున్నాడు.

బస్సెక్కిన గణపతిరావు టిక్కెట్టు కోసం పదిరూపాయల నోటు యిచ్చాడు కంగారులో చిల్లరడబ్బులు తెచ్చుకోవడం మరిచిపోయి.

''చదువుకున్నవారిలా కనిపిస్తున్నారు. మీరిలా పావలా యివ్వటానికి బదులు పది రూపాయల నోటిస్తే చిల్లరెలాగ సార్'' గట్టిగా విసుగు ముఖం పెట్టి మరీ అన్నాడు.

గణపతిరావుకి నవ్వుతున్న పిల్లిముఖం కనబడింది.

కండక్టరు అయిదు రూపాయలిచ్చేసి, నాలుగుమ్ముప్పావలా 'డ్యూ' అని టిక్కెట్టు వెనుక రాసిచ్చి దిగేటప్పుడు తీసుకోమన్నాడు.

బస్సుదిగి స్టేషన్‌లోకి నడిచాడు. అటూ—యిటూ తిరిగి 'బాంబే ఎక్స్‌ప్రెస్' వచ్చిందాని వాళ్ళని వీళ్ళనీ అడిగాడు. అంతా హడావిడిగా వుండటంచేత ఎవ్వరూ పట్టించుకోలేదు.

'ఎంక్వైరీ' అన్న బోర్డు దగ్గర కేడిలే తలుపేసుంది. ఇంతలో ఠక్కున జ్ఞాపకమొచ్చింది. తను బస్సులో 'డ్యూ' తీసుకోలేదన్న సంగతి. టిక్కెట్టు ముక్క నలిపి ఎక్కడో పడేశాడు. ఆశతో క్రిందికి చూశాడు. బీడీ ముక్కలు... సిగరెట్ ముక్కలు.

ఒకతను పెద్దమనిషిలా కనిపించాడు గణపతిరావు కంటికి. ఆ పెద్దమనిషి వెనకాల ఓ ఆడమనిషి, ఆమెతోబాటు ఒకతను నడుస్తున్నారు. తండ్రి—కూతురు—అల్లుడూ అయివుంటారని గ్రహించిన గణపతిరావు వారికి దగ్గరగా నడిచాడు.

పైటను నిండుగా కప్పుకుని హిందూ సంప్రదాయాన్ని గుర్తుకుతెస్తున్న ఆవిడతో పెద్దమనిషి ''జాగ్రత్త సుశీల ... అదిగో

# ఆశాజీవి

—డాక్టర్ దాశరథి

ప్రతి మామిడి పూయదు
ప్రతి కోయిలా కూయదు
ప్రతి లేఖిని వ్రాయదు
అయినా వస్తుంది నవ వర్షం!

నాకు కావలసింది నవవర్షం
నేను కోరుకునేది జన హర్షం
నాకు ఉత్తేజం కలిగించేది భవిష్యం
అందుకే వర్తమానాన్ని ఆదరిస్తాను

సుగంధ వాయువులు కావ్యాల్లో!
దుర్గంధ పవనాలు పట్నాల్లో!
ప్రణయాలు భావకవుల హృదయాల్లో!
ప్రణయాలు ప్రపంచ ప్రజల పయనాల్లో

నేను చేదు వేపపువ్వు మింగగలను
నేటి విషమయ ప్రపంచంలో ఉండగలను
ఇదంతా ఇష్టంవుండి కాదు సుమా!
భవిష్యత్తు బాగుంటుందని నమ్మగలను

చూడు వెనకాలే ఎవడో వస్తున్నాడు. ఇలాగే వచ్చి నగలు, పర్సులు కొట్టేస్తుంటారు'' అని మెల్లిగా అన్నా వినిపించుకున్న గణపతిరావుకి ఒళ్ళు మంటెక్కింది. 'ఇదంతా పిల్లిశకునం కాకపోతే మరేమిటి' అనుకున్నాడు.

వాచీ చూసుకున్నాడు పదయింది. విసిగెత్తిన గణపతిరావు బయటకొచ్చాడు. రెండడుగులు వేశాడు. ఇంతలో ఓ వ్యక్తి— పొడుగ్గా వున్నాడు, నీలంచొక్కా వేసుకున్నాడు, కళ్ళెరగా వుండటం, దట్టంగా మీసాలు కలిపేసుండడం ప్రత్యేకలక్షణాలు... ఇకపోతే అతగాడి చేతిలో ఏర్—బ్యాగ్‌లాంటిదేదో వుంది. ఓ సారి గణపతిరావుకేసి చూశాడు. అంతే పెద్దవాళ్ళకు చెప్పకుండా 'విడల్ట్స్ పిక్చర్' కెళ్ళిన కుర్రాడికి కలిగేదానికంటే ఎక్కువ భయమే వేసింది.

అలాగే ముందుకు నడిచిన గణపతిరావు వెనక్కి తిరిగాడు. వాడలాగే చూడడం అప్పుడె తనకు పుట్టిన కోపానికి కారణమైంది. అంతేకాదు కొంపదీసి వాడు తనని అమ్మాయనుకోవడం లేదుకదా— ఇది గణపతి బుర్రలోని సందేహం.

మళ్ళీ చూశాడు... క్షణాల్లో మార్పుంది కానీ ఆ భారీవిగ్రహపు చూపుల్లో ఏ మాత్రం తేడాలేదు.

ఈ వేళ ప్రొద్దుట్నుంచీ అన్నీ తన తలత్రిప్పే సంఘటనలే, ఖర్మకాలి వీడు నాలుగుటికి జేబులో పాతిక పూడగొట్టడు కదా అనుకుని ఆటోస్టాండు వైపునడిచి, ''ఖైరతాబాద్ వస్తావా'' అనడిగితే 'అయిదు రూపాయలు ఎక్స్‌ట్రా' అని కాళ్ళెత్తాడు ఆటోవాడు. పూడిపోయిన గుండె పెట్టుకుని యివతలకి వచ్చేశాడు.

బస్టాండుకు నడిచాడు...అతనూ వెనకే వస్తున్నాడు.

క్షణక్షణానికి గణపతిరావులో కలుగుతున్న 'భయం' రోజురోజుకీ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలా వుంది.

బస్టాండులో నిలబడ్డ తనలాంటివాళ్ళని ఒకడ్ని 'బస్సు వచ్చిందా' అని అడిగితే 'లాస్ట్‌బస్ లెవన్ థర్టీకి ఒకటుంది' అన్నాడు తూలుతు. అంటే తనింకా అలా అక్కడ గంట నుంచోవాలి...

జేబులో మావగారు పెట్టిన పర్సుంది... అందులో పాతిక వుంది ... చేతికి అప్పుడూ అప్పుడూ తిరిగే వాచీ వుంది.

నెమ్మదిగా అడుగులేస్తూ వింత వింతగా చూస్తూ అనుసరిస్తూనే వున్నాడు ఆ లంబు.

వాణ్ణిసారి చూడగానే గణపతిరావు ముఖం తనింట్లో ఎప్పుడూ తోమని చిల్లు యిత్తడి చెంబులా తయారయింది.

అక్కడ నిలబడడం ఆరోగ్యానికి కూడా అంతమంచిది కాదని వడివడిగా అడుగులేశాడు.

పాతబస్తీ, సబ్జిమండి ప్రాంతాల్లో మొన్నమొన్నటిదాకా జరిగిన అల్లర్లు మరెన్నో విధాలుగా ఆలోచించడానికి కారణమవుతున్నాయి.

'రవీంద్ర భారతి' దాకా వచ్చేశాడు. ఎలాగా అంటే వెనక్కి చూడకుండా అటు—

## మంచి పుస్తకాలు

1. మీరు ఇంగ్లీషులోనే మాట్లాడండి.
2. మేనర్స్ (మర్యాద, మన్నన)

కోర్సు నెం.1, కోర్సు నెం. 2, అంబడిపూడి. ఇంగ్లీషు అక్షరం ముక్క రాకపోయినా పై పుస్తకాలు చదివితే ఇంగ్లీషులో మాట్లాడేస్తారు. ఎవరైనా మాట్లాడితే మీకు అర్థం అవుతుంది. 6 రూపాయలు పంపితే పోస్టులో పంపిస్తాము. వి. పి. పద్ధతిలేదు.

**జలజ ప్రచురణలు, విజయవాడ-3**



**నెలకు రు. 1000 సంపాదించండి**


డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్

ఫ్రీ హాండ్ డ్రాయింగ్, ప్రకృతి సిద్ధమైన డిజైనింగ్, ప్రెన్సిల్స్, మొదలైన వానికి, పెయింటింగులకు — కలర్ స్కీమ్‌తో సహా యివ్వబడినది. చిత్రలేఖకులకు ఆవశ్యకమైన పుస్తకము ధర రు. 10 పోస్టేజి కాపీకి 1—50 వంతున ముందుగ చెల్లించి ఎలెక్ట్రిక్ గైడు రు. 10, 300 కాటేజి ఇండస్ట్రీ గైడు రు. 15

**LAXMI BOOK CORNER,**
**(M C) Aligarh-36**



**రక్త వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అపంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి

**డా॥ దేవర, ఫోన్ 551,**
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.



**WHEN NATURE FAILS**

New మరింత ఎత్తు, పొడుగు కాగలదు
H Super (2 నుండి 8 అం. వరకు పూచీ)
eight (For Super Heightness)

...లా పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని ...డండి. వయోపరిమితి లేదు. స్త్రీలు, పురుషులు ...డా పుచ్చుకోవచ్చు. HYTEX is a great ...ame and meant for popular people. ... Phail (20 T. A. B S.) Rs 7-50 ...vance By M.O. 3 Phails (60Tabs) ...s. 16/- money order by advance

M/s. VICTORIA COMMERCIAL COY.,
...ost No. 1. Ambala Cantt-133001 (N.I.)
...orresponding English (AMW/4/79)


# మార్జాల మహిమ

యిటూ, కార్లూ అవీ వెళుతున్నాయి. గానీ తనలా నడిచిమాత్రం ఎవ్వరూ వెళ్ళటం లేదు.

వెనక్కి చూశాడు...

ఈ సారీ ఆ లంబు వచ్చాడు.

అంతే గణపతిరావుగుండె, అనుమానం వూడే తన వసుషచొక్కా గుండీలా వూడి వట్టయింది.

ఎందుకావచ్చు... ?

"చుట్టుప్రక్కలెవరూ లేరు. యిక నీ పని క్లోజ్" అనా. ముందుకంటే నడకలో వేగం హెచ్చింది.

"అమ్మో. వీడు పెద్ద ప్లాన్‌లోనే వున్నాడు. యిలాగే యింటిదాకావచ్చి యిల్లు మెత్తం వూడ్చేయాలన్నది ప్లానేమో" అనుకుని ఓ పథకం ఆలోచించాడు.

ఇంకమెంచు యింటిని సమీపించినా, చటుక్కున వేరే సందులోకి తిరిగిపోయాడు.

ఇప్పుడు వాడు వెనక రావటంలేదు.

తానేసిన ప్లాన్‌కి తనే ఎంతో సంతోషించాడు.

పావుగంట సేపు ఆ సందులోనే కుక్కలరుస్తున్నా తచ్చాడి యింటికెళ్ళాడు.

లైటింకా వెలుగుతూనే వుంది. ఇంట్లో రాజ్యమింకా పడుకోలేన్నట్టుంది. అపును మరి తమ్ముడొస్తున్నాడని వుండదు ... అనుకుని తలుపు తట్టాడు. గడియలేకుండా దగ్గరగా వేసినట్టుంది. తలుపు తోసేసింది.

"ఎవరో వచ్చినట్టున్నారు" ఎవరిదో మగగొంతు.

ఇదేమిటి తనులేని సమయంలో తన భార్య ... ప్రక్కింటి కాలేజి కుర్రాడు చంద్రమా ? ఎదురింటి రాజారావా, ఎందు కంటే ఎప్పుడూ తన భార్యకేసి అదోలా చూస్తుంటాడు... ఛఛ. అనుమానం రాకూడదు. వాళ్ళలాంటివాళ్ళయితే మాత్రం తన భార్య అలాంటిది కాదు.

గణపతిరావుకి గుండె కొట్టుకోవడం క్షణమాగింది. వాడే ... యిక్కడి కొచ్చాడేమిటి...? అనుకుంటుండగానే.

"వీడేనండీ జగదీషు బావగారు చాలా ముందేవచ్చేసిండట మీరెక్కడెక్కడ తిరిగారో ఏమిటో" అసలు సంగతింకా తెలియ లేనట్టుంది రాజ్యంకి.

గణపతిరావే బావని ఎప్పుడో చూసిన గుర్తుండి అడుగుదామని దగ్గరకొస్తుంటే అతను దొంగనుకుని భయపడి పరిగెత్తడం, ఇంతకుముందు చాలా కాలం క్రితం వచ్చి వుండడంతో అక్కడిదాకా వచ్చేసరికి యిల్లు తెలిగ్గా కనుక్కోగలిగాడు.

'పిల్లి మహత్యమే కదా యిదంతా' అని మనసులో అనుకుని గణపతిరావు లోపలి కెళ్ళి కూజాలో మంచినీళ్ళు త్రాగాడు.

